పదిలో మెరిశారు..

● రాణించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు


కె వెన్నెల (580)


ప్రేమ్‌కుమార్ (579)


విక్టరీ సింబల్ చూపిస్తున్న మండల టాపర్లుగా నిలిచిన రామతీర్థం ఉన్నత పాఠశాల విద్యార్థులు

నెల్లిమర్ల రూరల్: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. రామతీర్థం ఉన్నత పాఠశాలలో మొత్తం 71 మంది విద్యార్థులకు 65 మంది ఉత్తీర్ణత సాధించగా.. వారిలో పి. మహేష్‌బాబు 586.. ఆర్. జ్ఞానేశ్వర రావు 585 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. సతివాడ ఆదర్శ పాఠశాలలో 95 మంది విద్యార్థులకు 92 మంది ఉత్తీర్ణత సాధించగా వెన్నెల 580.. ప్రేమ్‌కుమార్ 579 మార్కులతో పాఠశాల టాపర్లుగా నిలిచారు. అలుగోలులో 94 మందికి 82 మంది ఉత్తీర్ణత సాధించగా గీతాంజలి 562.. చంద్రిక 559 మార్కులతో సత్తా చాటారు. బొప్పడాంలో 79 మందికి 71 మంది ఉత్తీర్ణత సాధించగా హిమబిందు 559.. లీలాకుమారి 558 మార్కులతో టాపర్లుగా నిలిచారు. కొండవెలగాడలో 68 మంది విద్యార్థులకు 66 మంది ఉత్తీర్ణత సాధించగా మానస 575.. దీపిక 571 మార్కులు సాధించారు. మొయిదలో 52 మందికి 49 మంది ఉత్తీర్ణత సాధించగా కృష్ణవేణి 580.. హారిక 580.. వనిత 568 మార్కులతో టాపర్లుగా నిలిచారు. పారసాంలో 51 మందికి 45 మంది ఉత్తీర్ణత సాధించగా పూజిత 580.. శ్యామసుందర్ 566 మార్కులు సాధించారు. సారిపల్లిలో 54 మందికి 51 మంది ఉత్తీర్ణత సాధించగా ఝాన్సీ 554.. గణేష్ 546 మార్కులతో టాపర్లుగా నిలిచారు. సతివాడలో 60 మందికి 59 మంది ఉత్తీర్ణత సాధించగా వైష్ణవి 544.. భవ్యశ్రీ, గౌతమ్ 536 మార్కులతో టాపర్లుగా నిలిచారు. తంగుడుబిల్లి పాఠశాలలో 18 మందికి 17 మంది ఉత్తీర్ణత సాధించగా చైతన్య 514.. వరుణ్ 508 మార్కులు సాధించారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

టాపర్లు వీరే...


యశశ్రీ (587)

నెల్లిమర్ల: పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు ఎల్ మెహర్‌రేష్మ 592.. వై.యశశ్రీ 587 మార్కులతో మెరిశారు. మండలంలో ఓవరాల్‌గా 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు తెలిపారు.

87 శాతం..


మండల టాపర్ పతివాడ హిమవర్షకు స్వీట్ తినిపిస్తున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంధ్య

డెంకాడ: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 87 శాతం ఉత్తీర్ణత సాధించారు. అక్కివరం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని పతివాడ హిమవర్ష 588 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. డెంకాడ ఉన్నత పాఠశాల విద్యార్థిని మండల వాగ్దేవి 585.. జొన్నాడ ఉన్నత పాఠశాలకు చెందిన పి.భానుప్రకాష్ 582.. కేజీబీవీ విద్యార్థిని ఎం.దుర్గామల్లిక 582.. ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి కె.రాఘవేంద్ర 582 మార్కులు సాధించారు. అలాగే గుణుపూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెల్ల విష్ణుప్రియ 554.. పెదతాడివాడ ఉన్నత పాఠశాలలో మజ్జి రఘునందన్ 568.. అక్కివరం ఉన్నత పాఠశాలలో కంది జగన్ 553.. రఘుమండ ఉన్నత పాఠశాలలో నమల అనిత 557 మార్కులు సాధించారు. మోపాడ ఉన్నత పాఠశాలలో బి.శ్రీసాయిఝాన్సీ, జె.త్రివేణిలకు 560 మార్కులు వచ్చాయి.

కోనాడ జెడ్పీ టాప్..


దీపిక (592)


సాహితిని అభినందిస్తున్న హెచ్‌ఎం చలం

పూసపాటిరేగ : మండలంలోని కోనాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి టి. సాహితి 586 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. రెల్లివలస జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నడుపూరి హాసిని 580 మార్కులు సాధించి ద్వితీయస్థానంలో నిలిచింది. ఓక్‌ల్యాండ్ పాఠశాలలో విద్యార్థులు శతశాతం ఫలితాలతో అదరగొట్టగా.. నడుపూరు దీపిక 592 మార్కులు సాధించింది. కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థి మైపాడ సౌజన్య 553 మార్కులతో మెరిసింది.

అర్జీలు పరిష్కరించాలి

● కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్


రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ అంబేడ్కర్

పూసపాటిరేగ: ఫిర్యాదుదారులు సంతృప్తి చెందేలా అర్జీలు పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్‌లో వచ్చిన వినతులు, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన వినతులు, రీ ఓపెన్ అయిన వినతులపై సమీక్షించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అందిన వినతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సరైన సమాధానం ఇవ్వాలన్నారు. పాస్‌బుక్‌లు జారీ చేసే సమయంలో వీఆర్‌ఓలు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, అటువంటి వారిపై చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ కీర్తి, తహసీల్దార్ తాడ్డి గోవింద్, డీటీ, ఆర్‌ఐలు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

సమస్యలుంటే తెలియజేయండి..

విజయనగరం: ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, గుంతల పూడ్చివేత, పైప్‌లైన్ లీకేజీ, కాలువల మరమ్మతులు వంటి సమస్యలుంటే నగర ప్రజలు నేరుగా సంబంధిత అధికారులకు తెలియజేయాలని కమిషనర్ పల్లి నల్లనయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లకు నేరుగా ఫోన్ చేసి సమస్య వివరించవచ్చని పేర్కొన్నారు. అలాగే కార్యాలయం కాల్‌సెంటర్ నంబర్‌కు (98499 06486) ఫోన్ చేసి సమస్య తెలియజేయవచ్చన్నారు.

అధికారుల ఫోన్ నంబర్లు..		
శ్రీనివాసరావు	డీఈ	98499 07025
ప్రసాద్	డీఈ	98499 08295
మణికుమార్	డీఈ	98499 07027
రవికుమార్	ఏఈ	95502 99664

'ఉల్లాస్'తో శతశాతం అక్షరాస్యత


సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేషన్ కమిషనర్ నల్లనయ్య

● విజయనగరం కార్పొరేషన్ కమిషనర్ నల్లనయ్య

విజయనగరం: నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ పథకం ముఖ్య ఉద్దేశమని విజయనగరం కార్పొరేషన్ కమిషనర్ పల్లి నల్లనయ్య, వయోజన విద్య ఉప సంచాలకుడు అల్లు సోమేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు, వెల్ఫేర్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ.. శతశాతం అక్షరాస్యత సాధించేందుకు ప్రభుత్వం ఉల్లాస్ వంద రోజుల కార్యాచరణ రూపొందించిందన్నారు. నగర పరిధిలో సుమారు 10,200 మంది వయోజన నిరక్షరాస్యులు ఉన్నట్లు సమాచారం ఉందని..వారందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సూచించారు. వయోజన విద్య ఉప సంచాలకుడు అల్లు సోమేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ నెలాఖరులోగా వయోజన నిరక్షరాస్యులను గుర్తించి నివేదిక అందించాలన్నారు. అనంతరం జరిగిన మరో సమావేశంలో కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ.. టిడ్కో గృహ లబ్ధిదారులలో గుర్తించిన అనర్హులకు నోటీసులు జారీ చేయాలన్నారు. అలాగే కొత్త లబ్ధిదారుల వివరాలను సేకరించాలని తెలిపారు. సమావేశంలో టీపిఆర్‌ఓ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో న్యూ సెంట్రల్ స్కూల్ ప్రభంజనం


ఎం. నిహాల్ (595 మార్కులు)


570కు పైబడి మార్కులు సాధించిన విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్ రవితేజ

విజయనగరం: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అత్యధిక మార్కులు సాధించి విజయనగరం పట్టణంలో మొదటి స్థానంలో... జిల్లా స్థాయిలో రెండో స్థానంలో నిలిచి సత్తా చాటారు. ఎం. నిహాల్ 595 మార్కులు సాధించగా.... మరో ఇద్దరు విద్యార్థులు 589 మార్కులతో సత్తా చాటారు. అదేవిధంగా నలుగురు విద్యార్థులకు 585కు పైబడి.. ఐదుగురు విద్యార్థులకు 580 మార్కులు.. ఆరుగురు విద్యార్థులు 570 మార్కులతో విజయదుందుభి మోగించారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్‌వీఎం రవితేజ, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

భవానీలో శతశాతం ఉత్తీర్ణత..


విద్యార్థులతో భవానీ హైస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు

డెంకాడ: మండలంలోని చింతలవలస ఐదో ఏపీఎస్పీ బెటాలియన్ వద్ద ఉన్న భవానీ హైస్కూల్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. 65 శాతం మంది విద్యార్థులు 500 మార్కులు పైబడి సాధించారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఆడపక మోహిత్‌నాయుడు 589.. ఆదిమూలం భాగ్యశ్రీ 580.. పతివాడ యామిని 578 మార్కులతో సత్తా చాటారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్ అన్నెపు లోహితుడు, కరస్పాండెంట్ అన్నెపు గురుదేవ్ అభినందించారు.

నివాసం ఉన్న చోట పట్టాలివ్వాలి


ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

● సీపీఎం నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు

విజయనగరం గంటస్తంభం: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీఓ 30 ప్రకారం గొడగల వీధిలో 60 ఏళ్లుగా నివాసం ఉంటున్న వారికి రెండు సెంట్ల స్థలం ఉచితంగా ఇవ్వాలని సీపీఎం నగర కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల కోసం ఇచ్చిన జీఓను బడాబాబులు ఉపయోగించుకోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం నగర నాయకులు బి.రమణ,రాజు, నాగరాజు, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ


ర్యాలీ చేస్తున్న బీజేపీ నాయకులు, యువకులు

కొత్తవలస: కశ్మీర్‌లోని పహల్గాం సమీపంలో మంగళవారం జరిగిన ఉగ్రవాదుల దాడి ని ఖండిస్తూ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో యువత బుధవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. దేశంలో అశాంతిని సృష్టించాలనే ఉగ్రమూకలను ఐక్యంగా ఎదుర్కొందామని నినాదాలు చేశారు.

అప్రమత్తంగా ఉండండి

బొండపల్లి: ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వడగాల్పులు వీచే అవకాశం ఎక్కువగా ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ డోలా రాజేశ్వరరావు బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. అత్యవసర పని ఉన్న వారు తప్ప మిగతా వారు ఉదయం 10 గంటలు దాటిన తర్వాత బయట తిరగవద్దని, సాయంత్రం 4 గంటల తర్వాతే బయటకు రావాలని పేర్కొన్నా రు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అంతా ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

చీపురుపల్లిరూరల్(గరివిడి): పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందని, జ్ఞాన సముపార్జనకు పుస్తకాలు ఎంతో దోహదపడతాయని గరివిడి శాఖా గ్రంథాలయం అధికారి ఎం.ఉషారాణి అన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా కొండపాలెం హైస్కూల్‌లో విద్యార్థులకు పుస్తకపఠనంపై బుధవారం అవగాహన కల్పించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించారు. పాఠ్య పుస్తకాలతో పాటు కథలు, ఇతిహాసాలు, సక్సెస్ స్టోరీలు చదవాలని చెప్పారు.

క్లుప్తంగా

శ్మశానవాటికను అభివృద్ధి చేయండి
• సీపీఐ నాయకుల వినతి


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

విజయనగరం: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వైఎస్సార్‌నగర్‌కు వెళ్లే దారిలో గల శ్మశానవాటిక అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కమిషనర్ పల్లి నల్లనయ్యను బుధవారం కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..శ్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఎలక్ట్రికల్ బర్నింగ్ యంత్రం ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కుమ్మరివీధి జంక్షన్ నుంచి శ్మశానికి రోడ్డు వేయాలని.. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్.రంగరాజు, బూర వాసు, తదితరులు పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి..


కార్యాలయ ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తున్న బ్రాహ్మణ సమాఖ్య ప్రతినిధులు

విజయనగరం టౌన్: బ్రాహ్మణ సమాజాన్ని కించపరిచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీవీ శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర అధికార ప్రతినిధి వీఎస్ఎస్.కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రెండురోజుల కిందట కర్ణాటకలోని బీదర్, షిమోగా పట్టణంలో సీఈటీ ప్రవేశ పరీక్షకు హాజరైన బ్రాహ్మణ విద్యార్థులకు యజ్ఞోపవీతం ఉండడంతో పరీక్షకు అనుమతించకపోవడం దారుణమన్నారు. ఇది హిందూ ధర్మంపై ఒక పథకం ప్రకారం జరుగుతున్న దాడిగా పేర్కొన్నారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని, పరీక్షకు హాజరు కాలేకపోయిన విద్యార్థులకు సత్వర న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి శ్రీనివాస్, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు సరోజిని, పురోహితుల విభాగం ఉపాధ్యక్షులు భమిడిపాటి రామ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఒకరి అరెస్ట్

నెల్లిమర్ల: నవోదయం 2.0లో భాగంగా నెల్లిమర్ల ఎక్సైజ్ సీఐ ఎం. వెంకటరావు ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్ ఎం. నాగేశ్వరరావు సిబ్బందితో కలిసి గుర్ల మండలంలోని దేవుని కణపాక గ్రామంలో బుధవారం దాడులు నిర్వహించారు. తనిఖీల్లో ములగాపు లక్ష్మి 30 లీటర్ల సారాతో పట్టుబడడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటరావు తెలిపారు. దాడుల్లో హెచ్‌సీలు ఎం. అప్పారావు, వి. కృష్ణ, పీసీలు పి. జయరామ్‌నాయుడు, జి. సౌజన్య పాల్గొన్నారు.

పురిటిపెంటలో వైద్యశిబిరం

గజపతినగరం: మండలంలోని పురిటిపెంట గ్రామ సచివాలయం-2 పరిధిలో బుధవారం 104 వైద్యశిబిరం నిర్వహించారు. మరుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి సాయికృష్ణారెడ్డి శిబిరంలో 59 మందికి వివిధ వైద్యపరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.ఎండల తీవ్రంగా ఉన్నందున వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి ప్రజలకు సూచించారు.

ఆటోడ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం


రమేష్ కుటుంబానికి నగదు అందజేస్తున్న ఆటో వర్కర్స్ సేవా సంఘం సభ్యులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ పువ్వుల రమేష్ ఇటీవల గుండెపోటుతో మరణించారు.ఆయన కుటుంబానికి శ్రీ కనక మహాలక్ష్మి ఆటో వర్కర్స్ సేవా సంఘం రూ.12వేల ఆర్థిక సాయం చేసింది. సంఘ సభ్యులు మాడుగుల రమణ, కె.సన్యాసిరావు, వి.అప్పన్న, డి.రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

